SPECIAL స్పెషల్





# ఐరన్ మ్యాన్ సంజనారెడ్డి

## తొలి భారతీయ మహిళగా రికార్డు

**మహా:** జాతీయ స్థాయి స్విమ్మర్ గా క్రీడల్లో రాణిస్తూనే.. ఉన్నత విద్యాభ్యాసం కోసం లండన్ వెళ్లింది. అక్కడ చదువు కొంటూనే ఐరన్ మ్యాన్ ట్రయథ్లాన్ కోసం సన్నద్ధమయింది. ఇప్పుడు మాస్టర్స్ పూర్తి చేయడంతో పాటు.. అక్టోబరులో జరిగే ప్రపంచ ఐరన్ మ్యాన్ చాంపియన్ షిప్ కు అర్హత పొందింది. ఈ ఘనత సాధించిన తొలి భారత మహిళగా బొమ్మినేని సంజనారెడ్డి చరిత్ర సృష్టించింది. ఎంతో కష్టపడి అరుదైన ఘనత సాధించిన సంజనారెడ్డి.. భారత్ లో జరిగే ఒలింపిక్స్ నాటికి క్రీడా ఆర్థికరంగంలో మంచి ప్రావీణ్యం సంపాదించాలని ప్రణాళికలు సిద్ధం చేసుకుంది. ఇతర మహిళలకు భిన్నమైన రంగంలో రాణిస్తూ బ్రిటీష్ గడ్డపై వావ్ అంటూ రికార్డులు క్రియేట్ చేసింది సంజనా.

### చదువు కోసం వెళ్ళి..


"ఐరన్ మ్యాన్ వరల్డ్ చాంప్ యన్ షిప్ 'కు అర్హత సాధించిన తొలి భారత మహిళగా గుర్తింపు పొందడం సంతోషంగా అనిపి స్తోంది. నాకు క్రీడలంటే ఇష్టం. వ్యాపార రంగంపై ఆసక్తి ఇప్పుడు ఈ రెండిటినీ బ్యాలెన్స్ చేస్తూ భవిష్య తను తీర్చిదిద్దుకునే పనిలో ఉన్నా.. నేను పుట్టి, పెరిగిందంతా హైదరాబా ద్లా లోనే. నాన్న వెంకట్ రెడ్డి ఇంజినీర్. ప్రస్తుతం ఒక ఇన్ ఫ్రా కంపెనీ నడుపు తున్నారు. అమ్మ స్వప్న అందులో డైరె క్టర్. నేను ఇంటర్మీడియేట్ వరకు హైదరాబాద్ లోనే చదువుకున్నా. 2020లో గ్రాడ్యుయేషన్ కోసం లండన్ వెళ్లా. 'యూనివర్సిటీ ఆఫ్ బర్మింగ్హామ్'లో బీఎస్సీ ఎకనామిక్స్, తాజాగా ఎమ్మెస్సీ అర్బ న్ ఎకనామిక్ డెవలప్మెంట్ లో మాస్టర్స్ పూర్తి చేశా. నా చదువు, విదేశాల్లో నేను గడించిన అనుభవం స్వదేశానికి ఉపయోగ పడాలనే లక్ష్యంతో తిరిగి భారత్ కు వచ్చేశా. చిన్నతనంలో నాకు స్విమ్మింగ్ పై మక్కువ కలిగింది. గచ్చిబౌలి స్టేడియంలో ప్రొఫెషనల్ స్విమ్మింగ్ నేర్చుకోవడం ప్రారం భించా. ఫ్రీస్టయిల్ 800, 1500 మీటర్ల ఈవెం ట్లలో 2018, 2019ల్లో రాష్ట్ర చాంపియన్ నిలిచా. జాతీయ పోటీల్లో పాల్గొన్నాను కానీ పత కాలు గెలవలేకపోయా. ఆ దశలో క్రీడలు, చదువు. రెండింట్లో ఏది ఎంచుకోవాలనే ప్రశ్న ఉదయించిన ప్పుడు నా ముందు ఉన్న రెండు దారుల గురించి ఒకసారి ఆలోచించా. క్రీడాకారుల కెరీర్ ఎనిమిది నుంచి పదేళ్లే. ఆసియా క్రీడలు, ఒలింపిక్స్ ఆ తర్వాత ఏంటి? అంత దూరం వెళ్లడానికి అప్పట్లో క్రీడా రంగానికి ప్రభుత్వాల సహకారం పెద్దగా ఉండేది కాదు. మన దగ్గర క్రీడా మౌలిక సదుపా యాలు అంతంతమాత్రమే. ఇక చదువు. వ్యాపార రంగంపై ఆసక్తి ఉండడంతో దానికి సంబంధించిన కోర్సులు




చేస్తే భవిష్యత్తుకు భరోసా ఉంటుందని భావించాను. మన దేశం అన్ని రంగాల్లో వేగంగా అభి వృద్ధి చెందుతోంది. కొత్త ఆలోచనలతో స్టార్టప్స్ ప్రారంభిస్తే వ్యాపార రంగంలో రాణించవచ్చు అనిపించి ఉన్నత చదువులు కోసం యూకే వెళ్లా.

### ఇష్టంగా సాధన

ఒకరి బలవంతం లేకుండా మనకు వచ్చి చేస్తే ఏ పనీ కష్టంగా అనిపించదు. యూనివర్సిటీకి ఒక్క రోజు కూడా సెలవు పెట్టకుండానే సాధన చేసేదాన్ని. ఐరన్ మ్యాన్ ట్రయథ్లాన్ చాంపియన్ షిప్ లో మూడు ఈవెంట్లు ఉంటాయి. స్విమ్మింగ్, సైక్లింగ్, మారథాన్. ఇవన్నీ ఒక్క రోజులోనే పూర్తి చేయాలి. నేను స్వతహాగా స్విమ్మరు కావడంతో చిన్నప్పటి నుంచీ రోజూ లేవగానే వ్యాయామాలు చేసే అలవాటు ఉంది. ఈ అర్హత పోటీల్లో తృతీయ స్థానంలో నిలిచాను. తద్వారా వచ్చే అక్టోబరులో హవాయిలో జరిగే వరల్డ్ చాంపియన్ షిపకు అర్హత సాధించా, ఆస్ట్రేలియాలో జరిగిన ఈ అర్హత పోటీల్లో సముద్రంలో ఈదాల్సి వచ్చింది. ఇండోర్ స్విమ్మింగ్ పూల్స్ లో సాధన చేసి ఒక్కసారిగా సము ద్రపు ఉప్పు నీటిలో ఈత కొట్టడం కష్టంగా అనిపించింది. దీనికి తోడు నాకు కంటి చూపు సమస్య ఉండడంతో 'ఇ లెన్స్' వాడతాను. కాంటాక్ట్ లెన్స్ నీళ్లలో పెట్టుకోకూడదు. అలాగని అవి లేకపోతే నాకు సరిగ్గా కనిపించదు. అందుకే లెన్స్ తడవకుండా స్విమ్మింగ్ గాగుల్స్ పెట్టుకున్నా, కొంచెం దూరం ఈదిన తర్వాత గాగుల్స్ నుంచి కళ్లలోకి ఉప్పు నీరు వెళ్లిపోయాయి. కానీ వెనక్కి తగ్గలేదు. గంట 47 నిమిషాల్లో 38 కిలోమీటర్లు ఈదాను. నీళ్లల్లో నుంచి బయటికి వచ్చాక కుడి కన్నుతో అసలు చూడలేకపోయా, రెండు కళ్లల్లో నుంచి అదే పనిగా నీళ్లు కారుతూనే ఉన్నాయి. ఇక్కడితో ఆపేద్దామా? అని మధ్యలో అనుకున్నాను. కానీ మధ్యలో వదిలేస్తే రెండేళ్ల శిక్షణ వృథా అవుతుందని.. నాకు నేను ధైర్యం చెప్పుకొని ముందడుగు వేశా. ఇక ఐరన్ మ్యాన్ వరల్డ్ చాంపియన్ షిప్ అవ్వగానే వ్యాపార రంగంలోకి ప్రవేశించాలనేది నా లక్ష్యం. మన దేశంలో ఒలింపిక్స్ జరిగితే క్రీడా వ్యాపార రంగా నికి ప్రాముఖ్యత పెరుగుతుంది. కనుక ఆ దిశగా క్రీడా. మౌలిక సదుపాయాల కల్పన, క్రీడా ఆర్థిక విధానాల రంగంలో పని చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నా అని సంజనారెడ్డి మహా ప్రతినిధికి తెలిపింది.







### ఐరన్ మ్యాన్ పై ఆసక్తి

నేను పదో తరగతి చదువుతున్నప్పుడు యూట్యూబ్ లో ఐరన్ మ్యాన్ చాంపియన్ షిప్ గురించి తొలిసారి తెలుసుకున్నా తర్వాత దాని గురించి ఇంటర్నెట్లో శోధించా. కానీ ఐరన్ మ్యాన్లో పాల్గొనేందుకు అవసర మైన శిక్షణ, సదుపాయాలు మన దగ్గర అందుబాటులో లేవని తెలిసి అప్పటికి ఆ ఆలోచనను పక్కన పెట్టా. అయితే లండన్ వెళ్లాక అక్కడున్న క్రీడా మౌలిక సదుపాయాలు చూశాక నాలోని క్రీడాకారిణి మేల్కొంది. ఐరనామ్యాన్ కు సన్నద్ధమైతే బాగుంటుందని అనిపిం చింది. అలా 2023లో సాధన మొదలుపెట్టా చదువును నిర్లక్ష్యం చేయలేదు. తరగతులకు హాజరవుతూనే ఉదయం మూడు గంటలు, రాత్రి మూడు గంటలు సాధన చేసేదాన్ని, అండర్ గ్రాడ్యుయేషన్, మాస్టర్స్ రెండూ డిస్టింక్షన్లో ఉత్తీర్ణత సాధించా, మరోవైపు ఐరన్ మ్యాన్ వరల్డ్ చాంపియన్ షిప్ లో పాల్గొనేందుకు బ్రిటన్ కోచ్ థామస్ హంట్ దగ్గర శిక్షణ ప్రారంభించా.

రచనలకు ఆహ్వానం

ప్రతీరోజు ప్రచురితమయ్యే ఎడిట్ పేజీకి దేశ, రాష్ట్ర రాజకీయాలు, అంతర్జాతీయ పరిణామాలు, ప్రభుత్వాల తీరుతెన్నులు, వివిధ రంగాలపై విశ్లేషణలు, వ్యాసాలు, తాజా అంశాలపై అభిప్రాయాలు పంపండి.

మీ రచనలు పంపాల్సిన చిరునామా:
mahaapatrika@gmail.com
whatsapp-
74369 39999

# ఇందిరమ్మ క్యాంటీన్‌లో నోరూరించే మెనూ

## ఆరు రకాల.. అల్పాహారం.. సీఎం రేవంత్ ఐడియా

**మహా:** తెలంగాణలోని రేవంత్ సర్కార్.. ఇందిరమ్మ క్యాంటీన్లను తెచ్చేందుకు రెడీ అవుతోంది. హైదరాబాద్ నగరం అంతటా ఇందిరమ్మ క్యాంటీన్లు తెరిచి.. వాటి ద్వారా పేద వారికి అతి తక్కువ ధరకే అనగా కేవలం 5 రూపాయలకు రుచికరమైన, నాణ్యమైన అల్పాహారం అందించేందుకు ప్రణాళికలు రెడీ చేస్తోంది. త్వరలోనే నగర వ్యాప్తంగా ఇందిరమ్మ క్యాంటీన్లను అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ప్రస్తుతం నగరవ్యాప్తంగా మధ్యాహ్నం వేళ రూ.5కే భోజనం పెడుతూ.. పేద వారి కడుపు నింపుతున్న అన్నపూర్ణ క్యాంటీన్లనే.. ఇందిరమ్మ క్యాంటీన్లుగా మార్చనున్నారు. ఇకపై వీటిల్లో మధ్యాహ్న భోజనంతో పాటుగా ఉదయం పూట టిఫిన్ కూడా అత్యంత తక్కువ ధరకే అందించేందుకు రేవంత్ సర్కార్ ముందుకు వచ్చింది. దీనిలో భాగంగా ఇందిరమ్మ క్యాంటీన్ల ద్వారా అందించబోయే టిఫిన్లకు సంబంధించి.. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) మెనూ సిద్ధం చేసింది. వీటిల్లో ఇడ్లీ, పూరీ, ఉప్మా, పొంగల్‌తో పాటుగా మిల్లెట్ టిఫిన్లు కూడా అందించనున్నారు. జీహెచ్ఎంసీ నిర్ణయం మేరకు.. ప్రజల నుంచి ఒక్కో టిఫిన్‌కు కేవలం రూ.5 మాత్రమే వసూలు చేయనుంది. జీహెచ్ఎంసీలో వడ్డించే టిఫిన్‌కు సాధారణంగా రూ.19 ఖర్చవుతుండగా.. జనాల నుంచి రూ.5.. మిగతా రూ.14 ఖర్చును ప్రభుత్వమే భరించేందుకు సిద్ధమవుతుంది.

### టిఫిన్ మెనూ సూపర్

హరే కృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ రూపొందించిన టిఫిన్ మెనూను అమలు చేయనున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మిల్లెట్ ఆహారానికి అధిక ప్రాధాన్యత నిస్తూ రోజుకో రకమైన అల్పాహారాన్ని.. అత్యంత తక్కువ ధరకే సామాన్యులకు అందించనున్నారు. ఈ మెనూలో భాగంగా 6 రోజుల పాటు ఒక్కో రోజు ఒక్కో రకం టిఫిన్ వడ్డించనున్నారు. మెనూలో ఉన్న టిఫిన్ లిస్ట్ రోజు వారిగా ఇలా ఉండబోతుంది.

1వ రోజు: మిల్లెట్ ఇడ్లీ (3), సాంబార్, చట్నీ/పొడి
2వ రోజు: మిల్లెట్ ఉప్మా, సాంబార్, మిక్స్ చట్నీ
3వ రోజు: పొంగల్, సాంబార్, చట్నీ
4వ రోజు: ఇడ్లీ (3), సాంబార్, చట్నీ
5వ రోజు: పొంగల్, సాంబార్, చట్నీ
6వ రోజు: పూరీ (3), ఆలూ కూర్మా

ఇందిరమ్మ క్యాంటీన్లలో వడ్డించే ప్రతి టిఫిన్‌కు సరిపోయేలా ఖచ్చితమైన గ్రాముల వారీగా పదార్థ పరిమాణాలూ నిర్ణయించారు. ఉదాహరణకి మిల్లెట్ ఇడ్లీ తీసుకుంటే.. ఒక్కో ఇడ్లీ 45 గ్రాములు, సాంబార్ 150 గ్రాములు, చట్నీ 15 గ్రాములుగా ఉండనుంది. ఇందిరమ్మ క్యాంటీన్ల కోసం జీహెచ్ఎంసీ 139 ప్రాంతాల్లో కొత్త కంటైనర్లను ఏర్పాటు చేస్తోంది. ఇందుకోసం మొత్తం రూ.11.43 కోట్ల ఖర్చు చేయనున్నారు. ఈ క్యాంటీన్‌లలో నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలను పాటిస్తూ, పౌష్టికాహారాన్ని అందించడమే లక్ష్యం. పేద, మధ్య తరగతి ప్రజల కోసం రూపొందించిన ఈ పథకం.. తక్కువ ధరకే ఆరోగ్యకరమైన అల్పాహారాన్ని అందించడంలో మైలురాయిగా నిలవనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినూత్న కార్యక్రమాల అమలుకు ఇది నిదర్శనంగా చెబుతున్నారు.

